ఇదీ కాంగ్రెస్, బీజేపీ పరిస్థితి

వికారాబాద్ జిల్లా తాండూరు జనజాతర సభలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ మాట్లాడుతున్నప్పుడు ఖాళీగా ఉన్న కుర్చీలు

వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జనసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రసంగిస్తుండగా వెళ్లిపోతున్న ప్రజలు

బడాబాబుల కోసమే బీజేపీ

- పదేండ్లలో మోదీ చేసిందేం లేదు
- నోట్ల రద్దు, జీఎస్టీతో పేదలపై భారం
- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ధ్వజం
- అనంతపద్మనాభ స్వామి సాక్షిగా ఆగస్టు 15 వరకు రుణమాఫీ
- జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి మరో ఒట్టు

తాండూరు/కామారెడ్డి/పటాన్‌చెరు, మే 11: బడా బాబుల కోసమే బీజేపీ పనిచేస్తున్నదని, పదేండ్లలో ప్రధాని మోదీ దేశానికి చేసిందేమీ లేదని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ విమర్శించారు. నోట్ల రద్దు, జీఎస్టీతో పేదల నడ్డి విరిచారని మండిపడ్డారు. శనివారం వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన జనజాతర సభ, కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. అసమర్థ, అసంబద్ధ పాలనా విధానాలతో దేశ ఆర్థిక, సామాజిక జీవనాన్ని బీజేపీ తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని ప్రియాంక ఆగ్రహం వ్యక్తంచేశారు.

అద్భుత ప్రసంగాలు, అమోఘమైన వాగ్దానాలు, హావభావ విన్యాసాలు, ఆచరణ లేని ఆదర్శాలతో దేశ ప్రజలను మోదీ బురిడీ కొట్టించారని ఎద్దేవా చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించక రైతులు వ్యవసాయాన్నే మానేసే దుస్థితికి తెచ్చారని, వ్యవసాయ సబ్సిడీలు తగ్గించారని చెప్పారు. కార్పొరేట్లకు అనుకూల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేస్తూ పేదలను నట్టేట ముంచారని ఆరోపించారు. పదేండ్ల పాలనలో గ్యాస్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచిన బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

అనంతపద్మనాభ స్వామి సాక్షిగా..

ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా అక్కడి దేవుడిపై ఒట్టు పెట్టి మరీ రుణమాఫీ అమలు చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో నమ్మకం సడలినందుకే ఆయన దేవుళ్లపై ఒట్టు పెడుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటివరకు భద్రాద్రి రాముడు, బాసర సరస్వతి తదితర దేవుళ్లపై ఒట్టు పెట్టిన ఆయన తాజాగా తాండూరు సభలో మాట్లాడుతూ వికారాబాద్ అనంతపద్మనాభ స్వామి సాక్షిగా ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తామని మరోమారు ఒట్టేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న మోదీ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. శ్రీరాముడు అందరివాడని, బీజేపీకే సొంతం కాదని, మతాలు, దేవుళ్ల పేరుతో రాజకీయం చేసే బీజేపీని నమ్మొద్దని, అదానీ, అంబానీలను మోదీ మోస్తున్నారని ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో రేవంత్ మాట్లాడుతూ మోదీ మళ్లీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లను రద్దు చేస్తారని ఆరోపించారు. సురక్షితంగా, ఆదర్శంగా ఉన్న తెలంగాణలో బీజేపీ నాయకులు మతం మంటలు రేపి గొడవలు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు.

ప్రియాంక మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన జనాలు

తాండూరు సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతుండగానే జనాలు లేచి వెళ్లిపోవడం కనిపించింది. సభలో సరైన వసతులు లేవని వచ్చినవారు ఆగ్రహం వ్యక్తంచేశారు.

తెలంగాణ సొమ్ము ఢిల్లీకి

- ఆర్‌ఆర్ ట్యాక్స్‌ను తరలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌కు ఏటీఎంలా తెలంగాణ
- ఆ పార్టీకి సర్జికల్‌స్ట్రైక్స్ చేసే ధైర్యం లేదు
- కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ ట్రిపుల్ తలాక్
- 'ఇండియా' గెలిస్తే ఏడాదికో ప్రధాని
- వికారాబాద్, వనపర్తి సభల్లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా

వికారాబాద్/వనపర్తి, మే 11, (నమస్తే తెలంగాణ) : తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకున్నదని, ఇక్కడ సీఎం రేవంత్‌రెడ్డి ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి తరలిస్తున్నాడని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. వికారాబాద్, వనపర్తి జిల్లా కేంద్రాల్లో శనివారం నిర్వహించిన జనసభల్లో ఆయన మాట్లాడుతూ ఇండి యా కూటమి అధికారంలోకొస్తే ప్రధాని శరద్‌పవార్ అవుతారా? లేక మమతబెనర్జీ యా?, స్టాలినా?, ఉద్ధవ్‌ఠాక్రేనా? లేక రాహుల్‌గాంధీయా? అని ఎద్దేవా చేశారు. ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో ఇండియా కూటమి గెలిస్తే ప్రధాని ఎవరవుతారని రాహుల్‌గాంధీని అడిగితే ఏడాదికొకరు ప్రధానిగా పనిచేస్తారని చెప్పారని, ఏడాదికో ప్రధాని అయితే అత్యవసర సమయాల్లో దేశాన్ని ఎవరు రక్షిస్తారని ప్రశ్నించారు. తన ఫేక్ వీడియో షేరింగ్‌పై స్పందిస్తూ తాము అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సర్జికల్ స్ట్రైక్స్‌తో కాకులను కూడా చంపలేదన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదులను అంతమొందించామని, సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, ఉగ్రవాదులను కాంగ్రెస్ పెంచి పోషిస్తున్నదని విమర్శించారు. అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఖర్గే, రాహుల్, ప్రియాంకను ఆహ్వానిస్తే మజ్లిస్‌కు భయపడి హాజరుకాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ ట్రిపుల్ తలాక్‌ను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయక మాట నిలబెట్టుకోని ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిలిచిపోయాడని విమర్శించారు. కాగా సభలో అమిత్ షా ప్రసంగిస్తుండగానే ప్రజలు లేచి వెళ్లిపోవడం కనిపించింది. బీజేపీ కార్యకర్తలు జనాలను ఆపేందుకు ప్రయత్నించినా ప్రసంగం ముగిసే సమయానికి ప్రాంగణం సగం ఖాళీ అయింది. వనపర్తి సభలో గాంధీనగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు ఎండ తీవ్రత తాళలేక సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే కొందరు యువకులు ఆమెను బయటకు తీసుకెళ్లారు.

12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం

కొత్తగూడెం క్రైం, మే 11 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పీడియా అడవుల్లో శుక్రవారం జరిగిన ఎదురు కాల్పుల ఘటనలో మృతిచెందిన 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు శనివారం బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. అయితే మృతుల వివరాలను ఇంకా గుర్తించనట్లుగా తెలుస్తోంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం.71/2024
తేది: 10-05-2024
PUB/0435

స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును.మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
30.24.1397	పుట్ స్టెప్ అరేంజ్‌మెంట్
56.24.7001	24 ఫైబర్ ఆర్మోర్డ్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్
30243475A	స్లీపర్ కోచెస్ కొరకు లడ్డర్
38.24.2187	కాస్పుట్ కొరకు బౌటర్ స్ప్రింగ్
38.24.1331	లోకోమోటివ్స్ కొరకు స్క్రూ కప్లింగ్
38.24.2185	కాస్పుట్ కొరకు స్పుబ్బర్ స్ప్రింగ్
33.24.1203	LHB కొరకు కంట్రోల్ ఆర్మ్ ఫుల్లీ మెషీన్డ్ సెట్
30.24.3649	ప్రీవాలింగ్‌తో హెక్సా హెడ్ బోల్ట్ ఎం.24x90
73241511C	10x12ఎంఎం సైజ్ స్ప్లిట్ పిన్ స్టీల్
38.24.2318	యాంగిల్ కాక్ కొరకు లాకింగ్ బ్రాకెట్
38.24.1192	నాన్-ట్రాక్షన్ CBC కొరకు లాక్
33.24.1154	(రోల్ లింక్ అసెంబ్లీ కొరకు) ఫ్లెక్సిబుల్ జాయింట్
33.24.1155	(ట్రాక్షన్ లివర్ అసెంబ్లీ కొరకు) ఫ్లెక్సిబుల్ జాయింట్
47.24.1016	60KVA ట్రాన్స్‌ఫార్మర్ 750v/415v
30.24.1182	లాంగిట్యూడినల్ థీమ్
6024PT018	వేరియస్ వెల్డబుల్ CMS కొరకు రన్నింగ్ కాంట్రాక్ట్
6024PT017	వేరియస్ కర్వ్‌డ్ TWS కొరకు రన్నింగ్ కాంట్రాక్ట్
LH245820	ఎలాస్టోమర్ స్ప్రింగ్ ప్యాకేజ్
LH245821	ఎలాస్టోమరిక్ ప్యాడ్స్ సెట్
38.24.1480	SAB కొరకు అడ్జస్టర్ స్పిండ్లె
33.24.1189	యాక్సిల్ మౌంటెడ్ కొరకు స్టాండర్డైజ్డ్ బ్రేక్ డిస్క్
90245010B	2062 ప్రకారం ఎంఎస్ ప్లేట్ 12 ఎంఎం థిక్
60246508	కర్వ్స్ నుండి T-8979 నుండి 8982 కొరకు PSC స్లీపర్స్
6024PT0013	PSC మెయిన్ లైన్ స్లీపర్స్ నుండి T-8746
66245125A	వాల్వ్ రిలే, బట్టర్ స్విచ్ సేకరణ
45.24.1191	LHB టైప్ కొరకు LED టైప్ ఎమర్జెన్సీ లైట్ యూనిట్
38.24.2089	డ్రాప్ గేర్ పాడ్స్ సెట్
56.24.1006	పివిసి ఇన్సులేటెడ్, కేబుల్ కాపర్ కండక్టర్

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు:
తేది:23-05-2024న క్ర.సం.01, తేది: 27-05-2024న క్ర.సం.02 నుండి 06, తేది:28-05-2024న క్ర.సం.07 నుండి 13, తేది: 29-05-2024న క్ర.సం.14 &15,తేది:30-05-2024న క్ర.సం.16 నుండి 22, తేది:03-06-2024న క్ర.సం.23 & 24, తేది: 04-06-2024న క్ర.సం. 25, తేది:05-06-2024న క్ర.సం.26, తేది: 06-06-2024న క్ర.సం.27, తేది:10-06-2024న క్ర.సం.28.

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. **25 లక్షల** కంటే తక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి.
వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/సికింద్రాబాద్

టెండర్ ప్రకటన నం. 5 నుండి 6-DRM-W-HYB తేది: 09-05-2024 & 7 నుండి 8-DRM-W-HYB తేది:10-05-2024
PUB/0436
దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున డివిజినల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు **03-06-2024**న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.
టెండరు నం. 05-DRM-W-HYB పని పేరు: హైదరాబాద్ డివిజన్: ESO-73 ప్రకారం 10% రిజర్వు మరియు RUBల వద్ద ప్రస్తుతమున్న హైట్ గేజ్‌లకు అభివృద్ధి మరియు పాడైన ప్రాంతాల వద్ద హైట్ గేజ్‌ల యొక్క ఏర్పాటు. **సుమారు విలువ (రూ):**18800358/-, **బయానా (రూ):** 244000/-.
టెండరు నం. 06-DRM-W-HYB పని పేరు: హైదరాబాద్ డివిజన్: SC-DHNE సెక్షన్‌లో Br.నం. 155 & 178 వద్ద విధిగా ప్రత్యేక మరమ్మతులు, Br.నం. 99, 121, 155,178, 466 & 489 వద్ద సైడ్ పాత్‌వే యొక్క ఏర్పాటు మరియు SC-MUE సెక్షన్‌లో Br.నం. 661, 555, 512, 500 & 433 వద్ద ఇన్‌స్పెక్షన్ క్రెడిల్ ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయుట. **సుమారు విలువ (రూ):**23249765/-, **బయానా (రూ):** 266300/-.
టెండరు నం. 07-DRM-W-HYB పని పేరు: మేడ్చల్-సికింద్రాబాద్-ఉమ్దానగర్ సెక్షన్: 2 సంవత్సరాల కాల వ్యవధి కోసం మేడ్చల్-సికింద్రాబాద్-ఉమ్దానగర్ స్టేషన్ల మధ్య సబర్బన్ సెక్షన్లలో ర్యాగ్‌పికింగ్. (మేడ్చల్ స్టేషన్ యార్డ్ కలుపుకొని SC-MED సెక్షన్ కొరకు పనిని అమలు చేయాలి). **సుమారు విలువ (రూ):** 6787458/-, **బయానా (రూ):** 135800/-.
టెండరు నం. 08-DRM-W-HYB పని పేరు: హైదరాబాద్ డివిజన్: కాచిగూడ వద్ద PF5 పై PF క్విక్ వాటరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు. **సుమారు విలువ (రూ):** 176766.07/-, **బయానా (రూ):** 238400/-.
తదుపరి వివరాల కోసం వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించండి.
డివిజినల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్

టెండర్ ప్రకటన
PUB/0437
టెండర్ నంబర్లు **06-GUS-24-25-Sr.DEE-M-HYB.**
భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **Sr. DEE/M/HYB** వారు కింది టెండర్ల **ముగింపు తేది: 04-06-2024, 15.00 గంటల** వరకు ఇ-టెండర్లను కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/వైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే సమర్పించ గలరు. ఈ టెండరుకు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు స్వీకరించబడిన ఏదైనా మాన్యువల్ ఆఫర్ తిరస్కరించబడుతుంది.
క్ర.సం. 1, పని వివరణ: టెండరు నం. 06-GSU-24-25-Sr.DEE-M-HYB: 1) గతిశక్తి యూనిట్/HYB డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద మెదక్ స్టేషన్ వద్ద సాఫ్ట్ అప్‌గ్రేడేషన్/అభివృద్ధి-ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. **2)** గతిశక్తి యూనిట్/HYB డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద మెదక్ స్టేషన్ వద్ద దివ్యాంగుల కోసం కనీస అవసరమైన సౌకర్యాలు & సదుపాయాలు-ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. **3)** హైదరాబాద్ డివిజన్: ఎనర్జీ ఎఫిషియెంట్ ఇన్వర్టర్ ఏసీలతో సంప్రదాయ ఏసీల అప్‌గ్రేడేషన్ కొరకు ఏర్పాటు. **సుమారు విలువ (రూ):** 3,27,41,252/-, **బయానా (రూ):** 3,13,700/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 04-06-2024.
వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండరు యొక్క పూర్తి వివరాలను నోటీసు బోర్డులో చూడగలరు: Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071.
సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ హైదరాబాద్

టెండర్ ప్రకటన
PUB/0439
దిగువ తెలిపిన పనుల కోసం సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు భారత రాష్ట్రపతి తరపున **ఇ-టెండరింగ్ ద్వారా 03-06-2024**న **15.00** గంటల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.
క్ర.సం.1, టెండరు నం: N-SG-36-2024-25-DL-04 తేది: 10-05-2024, **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లో DOC టెస్ట్ రూమ్ వద్ద కొత్త డాటా లాగర్ సిస్టమ్ ఏర్పాటు. **సుమారు విలువ: (రూ.):** 1,74,24,100/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ):** 2,37,100/-, **పూర్తిచేయు కాలం:** 06 నెలలు, **టెండరు ఫారం ధర (రూ):** లేదు.
క్ర.సం.2, టెండరు నం: N-SG-36-2024-25-EX-05 తేది: 10-05-2024, **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లో సర్వర్ ఆధారిత IP ఎక్స్చేంజ్‌తో నాందేడ్ డివిజినల్ HQ (DOC) వద్ద ఎక్స్చేంజ్ యొక్క ఏర్పాటు. **సుమారు విలువ: (రూ.):** 87,53,549/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ):** 1,75,100/-, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **టెండరు ఫారం ధర (రూ):** లేదు.
సదరు పై టెండరు ముగింపు తేది **03-06-2024**న **15.00 గంటల**కు.
సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికామ్ ఇంజినీర్/నాందేడ్
A0556

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

ఐదు నెలల్లో ఎంతపనైపాయే

హైదరాబాద్‌పై తీవ్ర ప్రభావం

78 ఏండ్ల చరిత్ర, రూ. 3.4 లక్షల కోట్ల ఆస్తులు, 2.25 లక్షల కోట్ల ఆదాయం, 200 వరకూ అనుబంధ కంపెనీలు, 2.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్న 'ఎల్ అండ్ టీ' వంటి దిగ్గజ సంస్థనే వద్దనుకొన్న 'మెట్రో'ను ఏ కంపెనీ టేకోవర్ చేస్తుంది?

ఎవరూ ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రభుత్వమే మెట్రోను నడుపగలదా? దేశంలో తొలి మెట్రో నడిచిన 33 ఏండ్ల తర్వాత ఎంతో ఆలస్యంగా మన నగరానికి వచ్చిన మెట్రో పరుగు మళ్లీ ఆగిపోతే.. హైదరాబాద్ పరిస్థితేంటి??

- నష్టాలతో నడపలేమన్న ఎల్ అండ్ టీ
- కాంగ్రెస్ ఫ్రీ బస్సు స్కీమే కారణం
- మెట్రో నిలిచిపోతే నగరం ఆగమాగం
- అటకెక్కనున్న మెట్రో కారిడార్ల విస్తరణ
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

'మెట్రో రైలు'లేని హైదరాబాద్‌ను ఒసారి ఊహించుకోండి!ఎందుకంటారా?? దేశంలోనే అతిపెద్ద బహుళజాతి సంస్థల్లో ఒకటైన ఎల్ అండ్ టీ సంస్థ.. తాము హైదరాబాద్ మెట్రోను నడపలేం బాబోయ్ అని చేతులెత్తేసింది మరి. 'ఫ్రీ' బస్సు స్కీమ్‌తో మెట్రోకు నష్టాలు వస్తున్నాయని, దీంతో మెట్రోను అమ్మేయాలనుకొంటున్నట్టు ఎల్ అండ్ టీ సంస్థ ప్రెసిడెంట్ ఆర్ శంకర్ రామన్ స్వయంగా ప్రకటించారు.

కాంగ్రెస్ సర్కారు నిర్వాకమే ఇది.

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 11 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మెట్రో రైలును 2026 తర్వాత అమ్మకానికి పెట్టబోతున్నట్టు ఎల్ అండ్ టీ సంస్థ ప్రెసిడెంట్, శాశ్వత డైరెక్టర్, సీఎఫ్‌వో ఆర్ శంకర్ రామన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలోనే కాదు దేశ పారిశ్రామికవర్గాల్లోనూ లోతైన చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'మహాలక్ష్మి' స్కీమ్ కారణంగా.. మహిళలు మెట్రోల్లో ప్రయాణానికి ఆసక్తి చూపట్లేదని, దీంతో భారీ నష్టాలు వస్తున్నాయని, అందుకే అమ్మకం పెట్టాలనుకొంటున్నట్టు రామన్ కుండబద్దలు కొట్టారు.

ఎల్ అండ్ టీ తప్పుకొంటే ఎలా?

కాంగ్రెస్ 'ఫ్రీ' బస్సు స్కీమ్ కారణంగా నష్టాల్లో కూరుకుపోతున్న హైదరాబాద్ మెట్రో రైలును నడుపలేమని ఎల్ అండ్ టీ తేల్చిచెప్పింది. 65 ఏండ్లపాటు పలు రాయితీలు ఉన్నప్పటికీ.. అమ్మకానికే తమ ప్రాధాన్యమని కుండబద్దలు కొట్టింది. ఒకవేళ మెట్రో రైలు నిర్వహణ నుంచి ఎల్ అండ్ టీ తప్పుకొంటే మరేదైనా ప్రైవేటు కంపెనీ మెట్రో బాధ్యతలను స్వీకరిస్తుందా? అంటే సమాధానం లేదు. దీనికి కారణం లేకపోలేదు. 78 ఏండ్ల చరిత్ర కలిగి, రూ. 3.4 లక్షల కోట్ల ఆస్తులు, రూ. 2.25 లక్షల కోట్ల ఆదాయం, 200 వరకూ అనుబంధ కంపెనీలు, 2.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్న 'ఎల్ అండ్ టీ' వంటి సంస్థనే చేతులెత్తేస్తే 'హైదరాబాద్ మెట్రో'ను మరో కంపెనీ టేకోవర్ చేసే అవకాశాలు తక్కువని అంచనా వేస్తున్నారు.

ప్రభుత్వం టేకోవర్ చేస్తుందా?

దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లో మెట్రో సర్వీసులు నడుస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరులోని సర్వీసులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు (కొన్ని చోట్ల కేంద్రం భాగస్వామ్యంతో) నిర్వహిస్తుండగా.. హైదరాబాద్ మెట్రో మాత్రం పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం) పద్ధతిన నడుస్తున్నది. ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలో 90 శాతం వాటా ఎల్ అండ్ టీకి ఉండగా, మిగతా 10 శాతం రాష్ట్ర ప్రభుత్వానిది. ఒకవేళ, ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టీ తప్పుకొంటే, ఇతరత్రా ఏ కంపెనీ ప్రాజెక్టు టేకోవర్‌కు ముందుకు రాకుంటే.. మొత్తం మెట్రోను నడపడానికి ప్రభుత్వమే ముందుకు వస్తుందా? అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

మెట్రో నిలిచిపోతే ట్రాఫిక్ నరకం

1.3 కోట్ల జనాభా ఉన్న హైదరాబాద్‌లో దాదాపు 90 లక్షల వ్యక్తిగత వాహనాలు ఉన్నాయి. మెట్రో సర్వీసులు రావడంతో ఉద్యోగులు, సామాన్యులు వ్యక్తిగత వాహనాలను పక్కనబెట్టి మెట్రోలో ప్రయాణించారు. ట్రాఫిక్ కష్టాలు కొంతవరకూ తగ్గాయి. ఒకవేళ,మెట్రో సర్వీసులు ఆగిపోతే, ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగొచ్చు.

కంపెనీల రాకపై ప్రభావం

నగరంలో పెట్టుబడులు పెట్టాలంటే ప్రతీ కంపెనీ ఆలోచించే ప్రాథమిక అంశం రవాణా సౌకర్యాలు. ఉద్యోగులు ప్రయాణంలో అలిసిపోతే ఉత్పాదకతపై ప్రభావం చూపిస్తుంది. ఈ విషయాన్ని కంపెనీలు ప్రధానంగా తీసుకొంటాయి. రీజినల్ కనెక్టివిటీని కూడా విశ్లేషిస్తాయి. రవాణా సౌకర్యం మెరుగ్గా ఉన్న నగరాలకే సంస్థలు వరుసకడతాయి. నగరంలో మెట్రోసేవలు నిలిచిపోతే, కంపెనీల రాకపై ప్రభావం పడొచ్చు.

భూముల రేట్లు పడిపోయే ప్రమాదం

మెట్రో కారిడార్, స్టేషన్లు ఉన్న పరిధిలో భూముల రేట్లు బాగా పెరిగాయి. ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ దీనికి ఒక కారణమైతే, స్టేషన్ల దగ్గర మాల్స్ ఏర్పాటు చేయడం మరో కారణం. ఒకవేళ, నగరంలో మెట్రో సర్వీసులు నిలిచిపోతే, భూముల రేట్లు అమాంతం పడిపోవచ్చు.

కాలుష్యం పైపైకి.. అటకెక్కనున్న విస్తరణ

హైదరాబాద్‌లో ప్రస్తుతం కరెంటు ఆధారిత మెట్రో సర్వీసులు నడుస్తున్నాయి. ఈ సేవలు నిలిచిపోతే, ప్రజలు వ్యక్తిగత వాహనాల వైపునకు మళ్లొచ్చు. దీంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. మెట్రో సేవలు నిలిచిపోతే.. ప్రతిపాదిత మెట్రో కారిడార్ల విస్తరణ ప్రణాళికలు అటకెక్కుతాయి.

హైదరాబాద్ బ్రాండ్‌పై నీలినీడలు

దేశంలో తొలి మెట్రో రైలు కలకత్తాలో 1984లోనే ప్రారంభమైంది. 33 ఏండ్ల తర్వాత మనదగ్గర సేవలు మొదలయ్యాయి. మెట్రో సేవలు మళ్లీ నిలిచిపోతే.. టెక్, ఫార్మా, హాస్పిటాలిటీ రంగాలకు దిక్సూచీగా మారిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుంది. పారిశ్రామికవేత్తలు, పర్యాటకులు నగరంవైపు చూసే పరిస్థితి ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

Y.C.565/ATVM/ఫెసిలిటేటర్/నోటిఫికేషన్స్/2024-25
తేది: 09-05-2024
PUB/0441

హైదరాబాద్ డివిజన్‌లో ATVMల ద్వారా రిజర్వ్ చేయని టిక్కెట్‌ల జారీ కోసం ఫెసిలిటేటర్ల నియామకం కొరకు దరఖాస్తు ప్రకటన నం. Y/C.565/ATVM/ఫెసిలిటేటర్/నోటిఫికేషన్‌లు/2024-25 తేది: 09-05-2024.

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున, సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు మరియు ATVM ఉన్న రైల్వే స్టేషన్‌లోని అదే జిల్లాకు చెందిన సాధారణ ప్రజల నుండి ఫెసిలిటేటర్‌గా నియామకం కోసం దరఖాస్తులను కోరుతున్నారు. టికెట్లు పొందేందుకు స్మార్ట్ కార్డ్‌లను కలిగి ఉన్న ప్రయాణీకులకు సహాయం చేయడానికి మరియు హైదరాబాద్ డివిజన్‌లోని 22 రైల్వే స్టేషన్‌లలో ATVMల ద్వారా రిజర్వ్ చేయని టిక్కెట్‌లను జారీ చేయడానికి ఫెసిలిటేటర్‌లుగా పని చేయడానికి అనుమతి **31-03-2025** వరకు ఉంటుంది. ATVM స్మార్ట్ కార్డ్‌ల ద్వారా పంపిణీ చేయబడిన టిక్కెట్‌లపై చెల్లించాల్సిన 3% (తేదీ ప్రకారం) బోనస్ మొత్తాన్ని మినహాయించి, ఫెసిలిటేటర్‌గా నియామకం కొరకు రైల్వే ద్వారా ఎటువంటి వేతనం చెల్లించబడదు. అన్ని మునుపటి అప్లికేషన్‌లు మరియు స్టాండ్‌బై జాబితా స్టాండ్‌లు రద్దు చేయబడ్డాయి. సిద్ధంగా ఉన్న ఉద్యోగులందరూ కొత్